

దసరా ప్రశాంతంగా జరుపుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: మండల పరిధిలోని ప్రజలు దసరా పండుగ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ జి.వేణు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలందరూ దసరా పండుగ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి అలర్లు, గొడవలు లేకుండా పండుగను ప్రశాంతంగా చేసుకోవాలన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఎస్సైలు వినయ్‌కుమార్, మనీషా పాల్గొన్నారు.

పరివర్తనతోనే దేశ హితం

● వివేకానంద సేవా సమితి జిల్లా అధ్యక్షుడు బాల సిద్ధయ్య

నర్మెట: ఐకమత్యం, పంచపరివర్తనతోనే దేశానికి మంచి జరుగుతుందని వివేకానంద సేవా సమితి జిల్లా అధ్యక్షుడు మేకల బాల సిద్ధయ్య అన్నారు. పంచపరివర్తన దేశహితంలో భాగంగా ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా బుధవారం శివరామకృష్ణ విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. సామాజిక సామరస్యత, పర్యావరణం, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ, పౌర నియమాలువిషయాలను ప్రతీ పౌరుడు క్షణ్ణంగా గమనించి ఆచరణలో పెట్టాలని అన్నారు. అధర్మంపై ధర్మం సాధించిన విజయమే విజయదశమని తెలిపారు. జిల్లా ఆర్‌ఎస్‌ఎస్ కార్యవాహ మాట్లాడుతూ శత వసంతాల తపస్సు కారణంగానే దేశం ప్రగతి వైపు అడుగులు వేస్తోందని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బైగోని క్రాంతి కుమార్, వంగ రవి, పగిడిపల్లి నరహరి, స్వయం సేవకులు, యువజన నాయకులు, మాతలు, ప్రజలు పాల్గొన్నారు.

వ్యక్తి నిర్మాణమే ధ్యేయం

జనగామ రూరల్: దేశభక్తి పెంపొందించి వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా ఆర్‌ఎస్‌ఎస్ పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా సహకార్యవాహ దొంతుల శేఖర్ అన్నారు. మండలంలోని వడ్లకొండ గ్రామంలో దుర్గామాత పటానికి పూలమాలవేసి ఆయుధ పూజ చేసి శిక్షణ కార్యాక్రమం నిర్వహించారు. టీ జితేందర్ హరీష్. చింతకింది సంతోష్. మామిడి అనిల్ .ప్రమోదు. హర్ష వర్ధన్. కార్తీక్. నితీష్. సాయి శ్రీకర్ పాల్గొన్నారు.


నర్మెట: కార్యక్రమంలో బాల సిద్ధయ్య తదితరులు

మహిషాసుర మర్దిని అలంకరణలో అమ్మవారు

సాక్షి నెట్‌వర్క్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మంటపాల వద్ద భక్తులు హోమాలు, అన్నదానాలు, కుంకుమార్చన నిర్వహించారు. కాగా, బుధవారం అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.


జఫర్‌గఢ్: కుంకుమార్చన చేస్తున్న మహిళలు


జనగామ: ఉప్పలమ్మ ఆలయంలో మహిషాసుర మర్దిని అలంకరణలో అమ్మవారు


దేవరుప్పుల: వాసవీమాత ఆలయంలో సిద్ధిధాత్రి అలంకరణలో చండీమాత


పాలకుర్తి టౌన్: సోమేశ్వర ఆలయంలో..

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిల్పూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2005–06 పదోతరగతి పూర్వ విద్యార్థులు వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. క్రాంతిసాగర్, గొల్లపల్లి విష్ణు, రంజిత్, కిషన్‌ప్రసాద్, గొల్లపల్లి సాంబశివ, లింగయ్య, రాజేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

వావిలాలలో..

పాలకుర్తి: పాలకుర్తి మండలంలోని వావిలాల ప్రభుత్వ పాఠశాల 1996–97 పదో తరగతి విద్యార్థులు పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నానాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. పాఠశాలు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానిచారు. అలాగే పాఠశాలలో షెడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. వెంకన్న, రమేశ్, కిషోర్, శేఖర్, సమ్మయ్య, ప్రవీన్, నవీన్, శ్రీనివాస్, జ్యోతి, సుజాత, పద్మ, అహల్య పాల్గొన్నారు.


చిల్పూరు: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు


పాలకుర్తి: సమ్మేళనంలో 1996-97 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు

మేరీ క్యూరీ అంతర్జాతీయ పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్‌కు ఎంపిక


సుమన్‌ను అభినందిస్తున్న శ్రీధర్‌రావు

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన కల్లగీత కార్మికుడైన చిర్ర వెంకటేశ్వర్లు–రేణుక కుమారుడైన డాక్టర్ చిర్ర సుమన్‌గౌడ్ ప్రతిష్టాత్మకమైన మేరీ క్యూరీ (ఎంఎస్‌సీఏ)అంతర్జాతీయ పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యాడు. యూరోపియన్ కమిషన్ ప్రదానం చేసే ప్రతిష్టాత్మకమైన, అత్యంత పోటీ ఉండే మేరీ–క్యూరీకి ఎంపిక కావడంపై పలువురు హర్షం వ్యక్తంచేశారు. చిర్ర సుమన్ 2020 ఆగస్టులో వరంగల్ నిట్ నుంచి ప్రొఫెసర్ వెంకటాద్రి నారాయణన్ పర్యవేక్షణలో కెమిస్ట్రీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. అనంతరం తైవాన్‌లోని నేషనల్ చెంగ్ కుంగ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ టింగ్–హావో చెన్ మార్గదర్శకత్వంలో మెటీరియల్ కెమిస్ట్రీలో పోస్ట్ డాక్టోరల్ పరిశోధనలు నిర్వహించారు. ఈసందర్భంగా బుధవారం సుమన్, ఆయన కుటుంబసభ్యులను చిల్పూరుగుట్ట ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, రత్నాకర్‌రెడ్డి, సట్ల లింగయ్య అభినందించారు.

బాధ్యతల స్వీకరణ



జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ నూతన ఎస్సైగా బి రామారావు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించొద్దని అన్నారు. దసరా వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

శ్రీమహాదేవస్వామి ఆలయంలో పూజలు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని మహాదేవ స్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ కూరెళ్ల ఉపేందర్ ఆధ్వర్యంలో వేద పండితులు పిండిపోలు శ్రీనివాస్‌శర్మ మంత్రోచ్చరణలతో బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో సుహాసిని పూజ చేశారు. అమ్మవారిని మహిషాసురమర్దిని రూపంలో అలంకరించారు.

గేట్ నిర్మాణాన్ని ఆపాలి

బచ్చన్నపేట: తమ్మడపల్లిలో గడి మైసమ్మ ఆలయం వద్ద గేట్ నిర్మాణాన్ని ఆపాలని గ్రామ ప్రజలు కోరారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. గ్రామస్తులు దాసరి శ్రీనివాస్‌రెడ్డి, మట్టి బాల్‌రాజు, మ్యాకల రాజు, మట్టి రాజు, మల్లేశం ఉన్నారు.

నేత్రదానంతో అంధులకు చూపునివ్వొచ్చు



చిల్పూరు: నేత్రదానంతో అంధులకు చూపు ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు శంకర్‌రావు అన్నారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎలిశాల యాదమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కళ్లను దానం చేయగా బుధవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌రావు మాట్లాడుతూ నేత్ర, శరీరదానం చేస్తే అంధులకు, దివ్యాంగులకు మరోజన్మ ఇచ్చిన వారమవుతామని అన్నారు. కాగా, విశ్రాంత ఎంఈఓ బాల్నె రామయ్య తన మరణానంతరం శరీర దానానికి ముందుకు రాగా ఆయనకు ఐడీ కార్డు, పత్రం శంకర్‌రావు అందజేశారు.

సంక్షిప్త సమాచారం

సప్తసముద్రాలు దాటినా మరువని సంస్కృతి



దేవరుప్పుల: సప్తసముద్రాలు దాటి విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ మహిళలు మన సంస్కృతి పరిరక్షణకు పాటుపడడం మాతృదేశంపై ప్రేమకు నిదర్శనమని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, హెచ్‌ఆర్‌జే ట్రస్టు చైర్‌పర్సన్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అభివర్ణించారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో మిల్పిటాస్ నగరంలో ఆటా ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. యాంకర్ ఉదయభాను పర్యవేక్షణలో నృత్య నిపుణుడు కొండ్రు హుస్సేన్, యాంకర్ రచన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

పేదలకు అండగా కమ్యూనిస్టులు

జనగామ రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో నిస్వార్థంగా పనిచేసే కమ్యూనిస్టులను గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని గబ్బెట్ట గోపాల్‌రెడ్డి భవన్‌లో మోటే శ్రీశైలం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీలు ఎప్పుడు పేదల సమస్యలపై అనునిత్యం పోరాడుతూనే వారికి అండగా నిలుస్తున్నాయన్నారు. పాతూరు సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, రావుల సదానందం, పాతూరి ప్రశాంత్, జీడి ఎల్లయ్య పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించుకోవాలి

దేవరుప్పుల: రాజకీయాలకతీతంగా సమన్వయంతో వ్యవహరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించుకోవాలని మండల ప్రత్యేకాధికారి శ్రీధర్‌రావు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ తాటి సురేష్‌కుమార్ అధ్యక్షతన జరుగబోయే ఎన్నికల నిబంధనలపై పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎస్సై ఊర సృజన్‌కుమార్, సూపరింటెండెంటు పుష్పలత, పలు పార్టీల ప్రతినిధులు చింత రవి, ఇనుముల నాగరాజు, భాస్కర్ పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్తకు స్వాగతం

జనగామ రూరల్: డ్రగ్స్ రహిత సమాజం కోసం సూర్యాపేట జిల్లాకు చెందిన రాచకొండ ప్రభాకర్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జనచైతన్య బైక్ యాత్ర బుధవారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా పోలీసులు ఆయనకు స్వాగతం పలికారు.

ఎంపీఓగా ఎంపికైన శ్యాంకుమార్



పాలకుర్తి టౌన్: మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన నారగాని శ్యామ్‌కుమార్ గ్రూప్–2 ఫలితాల్లో ఎంపీవో(మండల పంచాయతీ ఆఫీసర్)గా ఎంపికయ్యారు. ఇటీవల టీజీపీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో 316 ర్యాంక్ సాధించారు. వరుసగా 5 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన శ్యామ్‌కుమార్‌పై ప్రశంసలు వెల్లువెత్తాయి.

మాజీ సర్పంచ్ సోమయ్య మృతి

కొడకండ్ల: కొడకండ్ల మాజీ సర్పంచ్ ఉప్పల చిన్న సోమయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, మండల ఇన్‌చార్జ్ ప్రసాద్‌రెడ్డి తదితరులు నివాసానికి చేరుకొని నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనందభాస్కర్ మాజీ సర్పంచ్ మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..

బచ్చన్నపేట: మండల కేంద్రానికి చెందిన బావండ్లపల్లి అబ్బయ్య(55) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం.. అబ్బయ్య ద్విచక్ర వాహనంపై జనగామ మండలం గానుగుపహాడ్‌కు వెళ్లి వస్తుండగా వడ్లకొండ వద్ద బైక్ అదుపు తప్పి వాగులో పడిపోవడంతో అబ్బయ్యకు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి క్షతగాత్రుడిని జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం గజ్వెల్‌లోని ఆర్‌వీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

అబ్బయ్య పాల ఉత్పత్తిదారుడు కావడంలో సొసైటీ నుంచి రూ.10వేలను చైర్మన్ బొమ్మెన ఆంజనేయులుగౌడ్ బుధవారం అందించారు. అలాగే కేబీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు కొండి వెంకట్‌రెడ్డి రూ. 5వేల సాయం చేశారు.

జేఎల్‌ఎంకు గాయాలు

తరిగొప్పుల: విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడడంతో విద్యుత్ జూనియర్ లైన్‌మన్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన మండలంలోని అక్కరాజుపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. అబ్దుల్‌నాగారం సబ్‌స్టేషన్ పరిధిలో కత్తుల సతీష్ జూనియర్ లైన్‌మన్‌గా విధులు నిర్వర్తిన్నాడు. కాగా అక్కరాజుపల్లిలో ఓ రైతు పొలంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగిస్తున్న క్రమంలో పట్టుతప్పి ప్రమాదవశాత్తు జారిపడగా తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించినట్లు సమాచారం.

మేకల చోరీ

లింగాలఘణపురం: మండల కేంద్రంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బెజ్జం రాంనర్సయ్య వ్యవసాయ బావి వద్ద ఉన్న నాలుగు మేకలను ఎత్తుకెళ్లారు. రోజువారీగా రాంనర్సయ్య ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా అక్కడ మేకలు కనిపించలేదు. దీంతో మేకలు చోరీకి గురైనట్లు గుర్తించాడు. నాలుగు మేకలు సుమారు రూ.40వేల నుంచి రూ.45లు వరకు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

విద్యుదాఘాతంతో గొర్రెలు మృతి

పాలకుర్తి: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటన మండలంలోని గూడూరులో చోటుచేసుకుంది. బెల్లి శ్రీనుకు చెందిన రెండు గొర్రెలు మేతకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి.

ఎన్‌ఎస్‌ఎస్‌తో నాయకత్వ లక్షణాలు

బచ్చన్నపేట: ఎన్‌ఎస్‌ఎస్ శిక్షణ శిబిరాలతో యువతలో నాయత్వ లక్షణాలు పెంపొందించవచ్చని ప్రోగ్రాం ఆఫీసర్ డి. మధు అన్నారు. చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత నెల 25 నుంచి బుధవారం వరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఐహెచ్‌ఎం కనకయ్య, అధ్యాపకులు శ్రీధర్, రాధాకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.